బాక్సింగ్ చాంపియన్‌కు సన్మానం


వర్షితను సన్మానిస్తున్న విజయభాస్కర్, శ్రీదేవి

చిక్కడపల్లి: ఇటీవల హరియాణాలో జరిగిన బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో 5 గోల్డ్‌మెడల్స్, 2 బ్రాంజ్ మెడల్స్ సాధించిన గాంధీనగర్‌కు చెందిన శిలవారి వర్షితను ఆదివారం సన్మానించారు. సోషల్ జస్టిస్ చారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బి.శ్రీదేవి ఆధ్వర్యంలో గాంధీనగర్‌లో జరిగిన కార్యక్రమంలో వర్షితను సన్మానించారు. సంస్థ ప్రధాన సలహాదారు డాక్టర్ బి.విజయభాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని వర్షితను సన్మానించి మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పడావో నినాదంలో భాగంగా మహిళలను ప్రోత్సహించడం లక్ష్యంగా తమ సంస్థం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జగన్నాథం, ప్రవీణ్, స్వప్న, సి.ఎస్తేర్, లావణ్యఅయిషా తదితరులు పాల్గొన్నారు.

మీ సమస్యలన్నీ పరిష్కరిస్తా

ముషీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్


ప్రార్థనలు చేస్తున్న ముషీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్



అపార్ట్‌మెంట్ అసోసియేషన్ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్


మాట్లాడుతున్న ముఠా జైసింహ

ముషీరాబాద్: రాంనగర్‌లోని మెట్రో రెసిడెన్సిలో విద్యానగర్, రాంనగర్ అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముషీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్, ముఠా జైసింహలు హాజరైయ్యారు. అలాగే విద్యానగర్‌లోని మోడ్రస్ టవర్స్‌లో కూడా అపార్ట్‌మెంట్ వాసులతో ఎమ్మెల్యే ముఠా గోపాల్ సమావేశమై వారి మద్దతును కోరారు. అపార్ట్‌మెంట్ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఠా గోపాల్ దృష్టికి తీసుకురాగా భవిష్యత్తులో మీ అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి వచ్చే ఎన్నికల్లో తమకు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరారు. అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మురళీధర్‌రావు, వైస్ ప్రెసిడెంట్ వి.రామమహేందర్‌రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంగిశెట్టి జగదీశ్వర్‌రావు, కె.కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేయండి

చిక్కడపల్లి: ముషీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్‌కు గాంధీనగర్ డివిజన్‌లోని యేసు వెలుగు మినిస్ట్రీస్ చర్చి నిర్వాహకులను కారు గుర్తుకు ఓటు వేయాలని ఆదివారం కోరారు. ఈ సందర్భంగా చర్చి పాదర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చర్చి సభ్యులందరూ కలిసి ముషీరాబాద్ అభ్యర్థి ముఠాగోపాల్‌కు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తారని హామీనిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ముదారపు రాకేష్, నరేష్, పాశంరవి, ఆకుల శ్రీనివాస్, పున్నసత్యనారాయణ, బొట్టు శ్రీను, అజయ్‌ముదిరాజ్, అశోక్, ఆనంద్, దినేష్, జహంగీర్ పాల్గొన్నారు.

ముఠా గోపాల్‌కు మద్దతు

ముషీరాబాద్: గాంధీనగర్ డివిజన్‌లోని బ్యాంక్ ఆఫ్ బరోడా కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్, సెక్రటరీ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఠా జైసింహ హాజరై ముఠా గోపాల్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో కాలనీ అసోసియేషన్ ఏకగ్రీవంగా ముఠా గోపాల్‌కు మద్దతు ఇచ్చి కారు గుర్తుకు ఓటు వేస్తామని తీర్మాణించినట్లు తెలిపారు.

బీఆర్‌ఎస్ నేతల ఇంటింటి ప్రచారం



ముషీరాబాద్: ముషీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ విజయాన్ని కాంక్షిస్తు రాంనగర్ డివిజన్ మేదర బస్తీలో పుట్టా లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ చేసిన అభివృద్ధి, సంక్షేమాలను వివరిస్తు మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీధర్, శంకు తదితరులు పాల్గొన్నారు.

నల్లకుంటలో ..


ఓటర్లకు బీఆర్‌ఎస్ కరపత్రాలను అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ వనం రమేష్

నల్లకుంట: నల్లకుంట మాజీ కార్పొరేటర్ వనం రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం నల్లకుంట డివిజన్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేష్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, సీనియర్ నాయకుడు ఎం.భూపతినాధ్, టీఆర్టీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అండగా నిలబడాలి


నల్లకుంటలో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రోహిణ్ రెడ్డి


బర్కత్‌పుర పార్కు వద్ద ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సింగిరెడ్డి రోహిణ్ రెడ్డి

కాంగ్రెస్ అభ్యర్థి రోహిణ్ రెడ్డి

కాచిగూడ: నియోజకవర్గం అభివృద్ధి కోసం తనను గెలిపించాలని అంబర్‌పేట కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సింగిరెడ్డి రోహిణ్ రెడ్డి కోరారు. ఆదివారం బర్కత్‌పుర హౌసింగ్‌బోర్డు కాలనీలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వాకర్స్‌ను కలిసి ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ హస్త గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అన్ని వేళలా అండగా ఉంటుందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌కు అధికార పట్టం కట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు దిడ్డి రాంబాబు, దేవిరెడ్డి విజితారెడ్డి, అనిత, స్థానిక కాలనీ ప్రతినిధులు దనుంజయ్ రెడ్డి, శేషునారాయణ్ పాల్గొన్నారు.

గెలిపిస్తే అభివృద్ధి చేస్తా

నల్లకుంట: హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీని తెలిపిస్తే అంబర్‌పేట నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ సి. రోహిణ్ రెడ్డి అన్నారు. మాజీ కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నల్లకుంట డివిన్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. ప్రచార పాదయాత్రలో గ్రేటర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కె. గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గరిగంటి రమేష్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కీర్తనల గానగోష్టి

చిక్కడపల్లి: ప్రముఖ వాగ్గేయకారుడు రాజా తూము నరసింహదాసు 190వ ఆరాధనోత్సవాల సందర్భంగా ఆదివారం రాత్రి చిక్కడపల్లి వివేక్‌నగర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీ భద్ర పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన కీర్తనల గానగోష్టి భక్తిని నింపింది. ప్రముఖ గాయకులు కేవీఏ బ్రహ్మానందం ఈ సందర్భంగా తూము దాసు కీర్తనలను మధురంగా ఆలపించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ మాచర్ల దేవనాథం, పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ బాసాని పద్మసూర్యప్రకాష్‌లు గాయకుడిని సన్మానించారు. శ్రీభద్రపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, ఆధ్యాత్మిక ప్రచారక్ తూము వేంకట రామకృష్ణ, పద్మనాభరావు, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

మనువాద దోపిడీ కులాల పార్టీలను ఓడించాలి



దళిత బహుజన పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణ స్వరూప్

కాచిగూడ: అసెంబ్లీ ఎన్నికల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం పనిచేస్తున్న పార్టీలకు ఓటు వేసి గెలిపించాలని, మనువాద దోపిడీ కులాల పార్టీలను తెలంగాణలో ఓడించాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు అడ్వకేట్ వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపునిచ్చారు. ఆదివారం నారాయణగూడలో జరిగిన ఓటు చైతన్య కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మనువాదుల రాజకీయ, సామాజిక దోపిడీ వారసులైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ వంటి పార్టీలు కోట్ల రూపాయలతో ఓటును కొనుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో డాక్టర్ వివిల్ రాజు, దేవునూరి శ్రీనివాస్, ఆదిత్య చిన్నన్, మద్దెల ప్రవీణ్ కుమార్, ఎండీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నోరి రఘురామమూర్తి బహుముఖ ప్రతిభాశాలి

చిక్కడపల్లి: కల్యాణి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి, రచయిత నోరి రఘురామమూర్తి రచించిన పురుషుల దినోత్సవం, డోంట్ వర్రీ బీ హ్యాపీ నాటికలు పుస్తకాల ఆవిష్కరణ ఆదివారం త్యాగరాయగానసభలో జరిగింది. చిత్ర నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని పుస్తకాలు ఆవిష్కరించి మాట్లాడారు. నోరి రఘురామమూర్తి బహుముఖ ప్రతిభాశాలి అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆవిష్కరించిన పుస్తకాలను రామసత్యనారాయణకు అంకితమిచ్చారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి మంజులా సూర్య, ప్రముఖ కవి గంటా మనోహర్‌రెడ్డి, ప్రముఖులు రాధా కుసుమ, సూర్య ప్రకాషరావు, హేమకల్యాణి, వల్లికుమారి, గోపాల్ ఆచార్య, సాయికుమార్, హేమకల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ డివిజన్ పదవికి తుడుం లక్ష్మి రాజీనామా

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ మహిళా విభాగం ప్రధానకార్యదర్శి తుడుం లక్ష్మీ రాజేందర్ తన పదవికి రాజీనామా చేశారు. ఆదివారం ఈ మేరకు తన రాజీనామా లేఖను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు పంపారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ 20 సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన పాటూరు రామయ్య కూతురుగా.. రాజకీయ కుటుంబంనుంచి వచ్చి గత గత మూడు సంవత్సరాల కిందట కల్వకుంట కవిత సమక్షంలో పార్టీలో చేరానన్నారు. అప్పటినుంచి క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేశానన్నారు. పార్టీ ఇచ్చిన బాధ్యతలను గౌరవించి పార్టీ నిర్వహించిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలు, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కష్టపడి పనిచేసే బాధ్యతలు నిర్వహించానన్నారు. ప్రస్తుతం వ్యక్తిగత కారణాలవల్ల డివిజన్ మహిళా ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్లు లక్ష్మీరాజేందర్ వివరించారు.

అన్ని విధాలుగా అభివృద్ధిచేశా


కాచిగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్


ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

నల్లకుంట: అంబర్‌పేట నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని, నన్ను మరోసారి ఆశీర్వదించాలని అంబర్‌పేట బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ కోరారు. ఆదివారం నల్లకుంటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లలో నియోజక వర్గంలో తాను చేపట్టిన అభివృద్ధి, ప్రభుత్వం ద్వారా అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మాజీ కార్పొరేటర్ వనం రమేష్, బీఆర్‌ఎస్ నాయకులు ఎం.భూపతి నాద్, మేడి ప్రసాద్, గాలపల్లి శంకర్, రమణానాయుడు, నవీన్, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటేయండి

కాచిగూడ: అంబర్‌పేట బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆదివారం కాచిగూడ డివిజన్‌లో స్థానిక బీఆర్‌ఎస్ నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌కు శ్రీరామరక్ష అన్నారు. భవిష్యత్‌లో మరింత అభివృద్ధి కావాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు ఎర్ర భీష్మదేవ్, శ్రీశైలం, బాలకృష్ణ, కె.సదానంద్, దాత్రిక్ నాగేందర్ బాబ్జీ, సునిల్ బిడ్లాన్, బి.కృష్ణాగౌడ్, సత్యనారాయణ, సింగిరాల మహేందర్ పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు వేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బిషప్ భాస్కర్ మోలకల, జరుసలేం మత్తయ్య

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: క్రైస్తవులు, పాస్టర్లు తమకు నచ్చిన పార్టీకి స్వేచ్ఛగా ఓటు వేసే విధంగా ఎలక్షన్ కమీషన్ తగిన రక్షణ కల్పించాలని భారత క్రిస్టియన్ కౌన్సిల్ రాజకీయ విభాగం చైర్మన్ బిషప్ భాస్కర్ మోలకల కోరారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య పార్కు వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిషప్ భాస్కర్ మోలకల మాట్లాడుతూ ఇటీవల బీఆర్‌ఎస్ పార్టీలోని అర్హత లేని వ్యక్తులు రాజకీయ లబ్ధికోసం ఆశపడి కాంగ్రెస్‌పార్టీలో చేరి తమకు అనుకూలంగా ఉన్న కొన్ని డినామినేషన్, ఇండిపెండెంట్ చర్చిల ఫాస్టర్లను బెదిరించి వారి చర్చి సభ్యుల ఓట్లు తాము చేరిన పార్టీకి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రతిజ్ఞలు చేయిస్తు ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయంపై తాము చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వికాస్‌రాజుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో భారత క్రిస్టియన్ కౌన్సిల్ నాయకులు జోసెఫ్ బాబు, జాన్ విజయ్, జరుసలేం మత్తయ్య పాల్గొన్నారు.

ఉద్యమకారుడిని ఆశీర్వదించండి


కాచిగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న స్వతంత్ర అభ్యర్థి మన్నె శ్రీనివాస్ యాదవ్

కాచిగూడ: అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్‌పేట నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి గెలిపించి ఆశీర్వదించాలని తెలంగాణ ఉద్యమకారుడు మన్నె శ్రీనివాస్ యాదవ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం కాచిగూడలో ఎన్నికల అధికారులు తనకు కేటాయించిన యాపిల్ పండు గుర్తుతో ఇంటింటికి తిరిగి ఓటర్లకు యాపిల్ పండు ఇస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు


కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నేత గుండు జగదీశ్‌బాబుతో అంజన్‌కుమార్‌యాదవ్


అంజన్‌కుమార్‌యాదవ్

చిక్కడపల్లి: ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోచుకుని రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ఆ పార్టీ ముషీరాబాద్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్ ఆరోపించారు. ఆదివారం సాయంత్రం గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్‌లో జరిగిన బహిరంగసభలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, చిక్కడపల్లి గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గుండు జగదీశ్‌బాబు ఆధ్వర్యంలో గాంధీనగర్ మత్స్యసహకార సంఘం సభ్యులు కె.నరసింహ, ఎస్.వెంకటేష్, రాజ్‌కుమార్, కె.రాజు, శ్రీనివాస్, పెద్దపల్లి, సుజాత, పద్మావతి, రాధాదేవి, భారతి తదితరులు అంజన్‌కుమార్‌యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేసారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం సాధ్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జి.సురేందర్, గోనె సాల్మన్ రాజు, మారిసెట్టి నర్సింగ్‌రావు, బాబ్జీ సాయికీర్త్, కెనెడీ రాజు, అభిషేక్ కెన్నడీ, గుర్రం గుంకర్, గుర్రం చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

'అంజన్ విజయం ఖాయం'

ముషీరాబాద్: ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్ విజయం సాధించడం ఖాయమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.కేశవ్ స్పష్టం చేశారు. ఆదివారం అడిక్‌మెట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని విమర్శించారు. కనీసం పేదలకు కొత్త రేషన్ కార్డులు, కొత్త ఫింఛన్‌లు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితిలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిన ఉద్యమంలో పది సంవత్సరాల కాలంలో ఏమి సాధించలేకపోయామని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్సారీ, నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జీఎస్ కేశవ్


బహిరంగ సభలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ రుణాన్ని తీర్చుకోవాలని ముషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం రాంనగర్ డివిజన్ శ్రీరామ్‌నగర్ బస్తీలో బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుమారు 400 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాలు కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోచుకోని దాచుకుంటున్నాయి తప్ప ప్రజలకు మేలు చేయడం లేదని విమర్శించారు. కేసీఆర్ పదేళ్ల ప్రభుత్వ కాలంలో అంతా అవినీతి మయం అని ప్రజలు గ్రహించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్, , అధికార ప్రతినిధి డాక్టర్ గౌరీసతీష్, సీనియర్ నాయకులు కాసాని ఆనంద్, లోకేష్‌యాదవ్, అంజియాదవ్, తోట విష్ణు, శ్రీధర్ పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌పై టైల్స్ తొలగింపు


ఫుట్‌పాత్‌పై టైల్స్‌ను తొలగించిన దృశ్యం

నల్లకుంట: చాలా చోట్ల ప్రధాన రహదారుల్లో ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు గురవుతున్నాయి. మరి కొన్ని చోట్ల వ్యాపారులు ఫుట్ పాత్‌పై ఏర్పాటు చేసిన టైల్స్‌ను తొగించి యథేచ్ఛగా ర్యాంపులు నిర్మించుకుంటున్నారు. అయినా జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శంకరమఠం నల్లకుంట ప్రధాన రహదారిలో గల ఎస్‌బీఐ ఏటీఎం సమీపంలో ఓ వ్యక్తి(వ్యాపారి) ర్యాంప్ నిర్మాణానికి ఫుట్‌పాత్‌పై టైల్స్‌ను తొలగించారు. ప్రధాన రహదారిలో ఫుట్‌పాత్‌పై టైల్స్ తొలగించి ర్యాంపు నిర్మాణం చేపడుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం మొద్దు నిద్రలో ఉన్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి కారణంగా ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని సర్వత్రా ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ అధికారులు స్పందించిన ఫుట్‌పాత్‌పై టైల్స్ తొలగించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

'కాంగ్రెస్‌ది అభయ హస్తం కాదు..భస్మాసుర హస్తం'


జగదీశ్వర్‌రావు

ముషీరాబాద్: కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో అభయ హస్తం కాదని అది భస్మాసుర హస్తం అని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సంగిశెట్టి జగదీశ్వర్‌రావు ఆరోపించారు. ఆదివారం విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంగిశెట్టి జగదీశ్వర్‌రావు మాట్లాడుతూ 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ పథకాలను ఎందుకు అమలు చేయలేదని విమర్శించారు. వస్తున్న ఆదాయం ఎంత, ఉన్న జనాభా ఎంత, ఇప్పుడు అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ఎన్ని, రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటి, కొత్తగా ప్రవేశపెట్టిన పథకాలకు ఎంత ఖర్చు అవుతుందో లెక్కలు లేకుండా దొడ్డిదారిలోనైనా ప్రభుత్వంలోకి రావాలని చెప్పి పథకాల పేరుతో ప్రజలను మోసం చేసే కార్యక్రమం అని విమర్శించారు.

నిత్య అభ్యాసంతోనే విద్యార్థుల పురోగతి సాధ్యం


సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణదేవరావు

చిక్కడపల్లి: నిత్య అభ్యాసంతోనే విద్యార్థులు పురోగతి సాధిస్తారని నల్సార్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ శ్రీకృష్ణదేవరావు అన్నారు. చిక్కడపల్లి పెండేకంటి న్యాయ కళాశాల నిర్వహిస్తున్న కార్పొరేట్, కమర్షియల్ లా పై రెండురోజుల జాతీయ సదస్సులో చివరి రోజైన ఆదివారం సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేట్ అండ్ కమర్షియల్ చట్టాలపై అవగాహన కల్పిస్తూ కార్పొరేట్ రంగంలో వచ్చిన మార్పులు, సాధించిన అభివృద్ధిని తెలిపారు. బషీర్‌బాగ్ పీజీ కాలేజ్ ఆఫ్ లా, ఉస్మానియా విశ్వవిద్యాలయం బోర్డ్ ఆఫ్ స్టడీస్ లా విభాగం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమకాలీన ఆచరణాత్మకమైన కృషితోనే సమాజం పురగతి చెందుతుందన్నారు. అందుకోసం విద్యార్థులు తమ వంతు కృషి చేయాలని సూచించారు. వాసవి అకాడమి ఆఫ్ ఎడ్యుకేషన్ కోశాధికారి ఎం.వి. పార్థసారధి, వివిధ రంగాల, కళాశాలల ప్రతినిధులు, నిపుణులు, అధ్యాపకులు, న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

కవాడిగూడలో బీఎస్‌పీ ఇంటింటి ప్రచారం


దోమలగూడలో ప్రచారం నిర్వహిస్తున్న బీఎస్‌పీ అభ్యర్థి నరేందర్

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గ బీఎస్‌పీ అభ్యర్థి పి.నరేందర్ కవాడిగూడ, దోమలగూడలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కరపత్రాలను పంచుతూ ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. తమను గెలిపిస్తే అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మిస్తామని, ఫించన్‌లు పెంచి సకాలంలో అందిస్తామని ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా ఉపాధ్యక్షులు విశ్వచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి నంద కుమార్, పరమేశ్వర్, రహీంఖాన్, ఎం.భాస్కర్, నరసింహ, సాయికిరణ్ పాల్గొన్నారు.

తక్కువ నిధులు తెచ్చిన ఘనత ఎమ్మెల్యేదే..


పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్

చిక్కడపల్లి: నియోజవర్గానికి తక్కువ నిధులు తెచ్చిన ఘనత ముషీరాబాద్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేదేనని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ ఎద్దేవా చేసారు. ఆదివారం సాయంత్రం గాంధీనగర్ డివిజన్‌లో బీజేపీ ఎన్నికల కార్యాలయాన్ని ఆమె పార్టీ అభ్యర్థి పూస రాజుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పావనివినయ్‌కుమార్ మాట్లాడుతూ అవసరం లేని స్టీల్ బ్రిడ్జి నిర్మాణానికి ఖర్చు చేసిన నిధులను సైతం తన అభివృద్ధి ఖాతాలో ఎమ్మెల్యే గోపాల్ వేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీజేపీ అభ్యర్థి పూస రాజును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పూసరాజు మాట్లాడుతూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృషిచేసి తనను గెలిపించాలని కోరారు. డివిజన్ బీజేపీ అధ్యక్షుడు రత్నసాయిచంద్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయ, విప్లవ, అస్తిత్వవాద కవి నందిని సిధారెడ్డి

హిమాయత్‌నగర్: అభ్యుదయ, విప్లవ, అస్తిత్వవాద ఉద్యమాలతో మమేకమవుతూనే మనిషి కోసం కాలంలో పాటు కలిసి అడుగులు వేసిన కవి సిధారెడ్డి అని ప్రముఖ సాహితీవేత్త కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత కె.శివారెడ్డి అన్నారు. మహాకవి సినారె కల్యాణ పీఠం ఆధ్వర్యంలో బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్‌లో నిర్వహించిన నందిని సిధారెడ్డి సాహిత్య సమాలోచన, మహాకవి సినారె జీవన సాఫల్య పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శివారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిధారెడ్డికి సినారె జీవన సాఫల్య పురస్కారం అందజేశారు.